మహానేతకు ఘన నివాళి



సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో పూల మాలలు వేస్తున్న మాజీ మంత్రి అంబటి



రెంటపాళ్లలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ ఏకుల మనీషా, మహిళల నివాళి

- ఘనంగా దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- వాడవాడలా నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు
- అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని సత్తెనపల్లి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'సత్తెనపల్లి నుంచి రాంబాబు వెళ్లిపోతాడని ఎవరైనా అంటారేమోనని .. సత్తెనపల్లి నుంచి వెళ్లే ప్రశ్నే లేదు. ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలిచాను. .. గెలిచిన చోటే మళ్లీ ఓడిపోయాను. భగవంతుడు, ప్రజల ఆశీస్సులు ఉంటే మళ్లీ సత్తెనపల్లిలో గెలుస్తాను.' అంటూ ధీమా వ్యక్తం చేశారు. మండల ప్రెసిడెంట్లు రాజీనామా చేయకపోతే కేసులు పెడతామని బెదిరిస్తుంటారని, కొంతమంది లోపాయి కారికంగా రాజీ పడిపోతున్నారన్నారు. వీటిని ఆపటానికి తన దగ్గర ఏమీ మంత్ర దండం లేదన్నారు. వ్యక్తిత్వం ఉన్నవారే రాజకీయాల్లో రాణిస్తారని మాజీ మంత్రి స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రాజనారాయణ, నాయకులు బాబురావు, సాంబశివరావు, నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, సూరిబాబు, విజయ భాస్కర్ రెడ్డి, పురుషోత్తమరావు, విజయభాస్కర్‌రెడ్డి, మౌలాలి, శ్రీనివాసరావు, జైపాల్, సతీష్, ఆనంద్, రామలింగారెడ్డి, వెంకటేశ్వరరెడి, బాబు, అఖిల్ పాల్గొన్నారు. రైల్వే గేటు వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవదాస్ నివాళులర్పించారు. కోటేశ్వరరావు, పాల్, డేవిడ్, ప్రభాకర్, మహ్మద్ హనీఫ్, మాణిక్యరావు పాల్గొన్నారు.



దేచవరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నాయకుల నివాళి

- పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ శివప్రసాద్, నాయకులు మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు(బుల్లోడు), 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఆదాం, సూరి, చంటి, ఆనంద్, సాంబయ్య, ప్రసాద్, 19వ వార్డులో విజయ్ కుమార్, బాబు, కోటి, సునీల్, సుబ్బారావు వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.
- సత్తెనపల్లి మండలంలోని గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షుడు పురుషోత్తమరావు, ఎంపీపీ ఎలవర్తి పాటి జైబూన్‌బీ, జెడ్పీటీసీ నాగేశ్వరమ్మ, సర్పంచ్ మనీషా, విజయభాస్కరరెడ్డి, జైపాల్, శివనారాయణ, సాంబయ్య, ఓబయ్య, చంద్రశేఖరరెడ్డి, శంకరారెడ్డి వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు.

పెదకూరపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, ఎస్సీ కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

రాజుపాలెం: గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి సోమవారం ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, మర్రి సుబ్బారెడ్డి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ నందనం, వేల్పుల వెంకటేశ్వర్లు, గన్నుపల్లి వెంకటరమణ, నాయకులు చంద్రమౌళి, ప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జైభారత్‌రెడ్డి, తిరుపతిరావు, జానీ, పుల్లారావు పాల్గొన్నారు. పులిచింతల నిర్వాసితుల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పాలువాయి ఆదినారాయణ, వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్పించారు. కొండమోడు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సునీత పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఎంపీటీసీ మేరీ, నాయకులు శ్రీనివాసరెడ్డి, మహేష్, రఘునాథ్‌రెడ్డి, శివకాంత్, రవిచంద్, లతీఫ్, సలీమ్, హుస్సేన్, బాషా, నాగయ్య, వెంకట్రావు, నాని, రాము పాల్గొన్నారు.



కొండమోడు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళి

భయంకర్ సుభాని, ఆదంషఫీ పాల్గొన్నారు.

అమరావతి: అమరావతి రెవెన్యూ కచేరి సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం సోమవారం పార్టీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, అలా లక్ష్మీ నారాయణ, వెంపా వాసు ఆదాం, రాఘవపురపు రమేష్, పాపారావు, సూరిబాబు పాల్గొన్నారు. లేమల్లె గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ పున్నమ్మ, నాయకులు శ్రీను, యలమంద, సుధాకర్, శంకర్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

నకరికల్లు: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలోని నకరికల్లు, చల్లగుండ్ల, నర్సింగపాడు, గుండ్లపల్లి, రూపెనగుంట్ల, దేచవరం తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. దేచవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, హుస్సేన్‌బీబాషా, నాయకులు కోటిరెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య స్థానిక వైఎస్సార్ కాంస్య విగ్రహానికి సోమవారం ఘన నివాళులర్పించారు. పులిహోర పంపిణీ చేశారు. ఎంపీపీ నరశింహారెడ్డి, నాయకులు నెల్లూరి చంద్రబాబు, తుమ్మా చిన్నపరెడ్డి, సర్పంచ్ వీరబాబు, సాతర్ల శ్రీనివాసరావు, తిమోతి, శ్రీనివాసరావు, సంసోను, సందెపోగు పున్నారావు పాల్గొన్నారు. తాళ్లచెరువులో అన్నదానం చేశారు. కోగంటివారిపాలెంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ విగ్రహానిక నివాళులర్పించారు. సర్పంచ్ నాగిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. రుద్రవరంలో అనుముల సాంబిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈమని బ్రహ్మారెడ్డి, తలతల శివారెడ్డి, ఎంపీటీసీ మేకా మల్లేశ్వరి పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు

ముప్పాళ్ల: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఇందూరి నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, న్యాయవాది మాధవి, అన్నపురెడ్డి సాయిరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఎస్.కె.ఖాశిం, శివరామిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కిక్కురు రామిరెడ్డి, వీరారెడ్డి సోమవారం మాదలలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఎంపీటీసీ అంజిబాబు, నాయకులు పుల్లారెడ్డి, శ్రీను, బుజ్జి, తాళ్ళ నాగేశ్వరరావు, అయ్యప్ప, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జయరావు, రాజు, రాయుడు, సైదా, నాగులు, గుంటూరు నాగులు తదితరులు పాల్గొన్నారు.



నకరికల్లు: జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటరాములు గుండ్లపల్లి గ్రామంలో వర్షానికి తడిచిన వరి పైరును సోమవారం పరిశీలించారు. పంటలో మార్పులు సంభవిస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఏఓ కె.దేవదాసు, జిల్లా వనరులకేంద్రం డీడీఏ ఎం.శివకుమారి, లాంఫాం శాస్త్రవేత్త డాక్టర్ సాంబశివరావు, ఏడీఏ బి.శ్రీకృష్ణదేవరాయలు, సిబ్బంది పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మీరయ్య, మస్తాన్ షరీఫ్



అమరావతిలో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



బెల్లంకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



అచ్చంపేటలో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



క్రోసూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

సత్వరం వరద బాధితులను ఆదుకోవాలి



అమరావతి: కృష్ణానది వరద బాధితులను సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం అమరావతిలో వరద ప్రభావిత ప్రాంతాలు, నీట మునిగిన పొలాలను సీపీఎం ప్రతినిధి బృందం సందర్శించింది. కౌలు రైతులకు ఈ–క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపరిహారం అందించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి.రవిబాబు, మండల కార్యదర్శి బి.సూరిబాబు, బలిజేపల్లి కౌలు రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



అచ్చంపేట: పోషకాహార మాసోత్సవ ర్యాలీని మండల కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ జి.శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు. పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఏఎన్‌ఎంలు, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

సత్తెనపల్లి: తుపాను, వరదల నేపథ్యంలో ప్రజలకు సహాయ సహకారాల కోసం మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ కొలిమి షమ్మి సోమవారం తెలిపారు. 08641–232110 నంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కె.శ్రీనివాస చక్రవర్తి సోమవారం తెలిపారు. వీఆర్వోలు, వీఆర్‌ఏలు అందుబాటులో ఉంటారన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో 98499 04018 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

నిత్యావసరాల పంపిణీ

అచ్చంపేట: తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ స్థానిక జెడ్పీ హైస్కూలులోని పునరావాస కేంద్రంలో సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మొత్తం 61 కుటుంబాలకు 25 కిలోల బియ్యం, కేజీ పంచధార, అర కిలో పామాయిల్, కేజీ కందిపప్పు అందజేశారు. మరో రెండు రోజులు పునరావాస కేంద్రాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ఎనిమియా పరీక్షల పరిశీలన

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో జరుగుతున్న ఎనిమియా వైద్య పరీక్షలను సోమవారం ఐసీడీఎస్ సీడీపీఓ టీ.శ్రీలత సందర్శించారు. ఈ నెల 30 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోను పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సూపర్‌వైజర్లు ఎం.అనంతలక్ష్మి, జి.జయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ వైద్యశాల ఎదుట ఆందోళన


సత్తెనపల్లి: వైద్యుల నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందంటూ కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాల ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. వివరాలు మేరకు పుట్ట వారి వీధిలో నివసిస్తున్న షేక్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ కెనడాలో ఉద్యోగం చేస్తున్నాడు. గర్భిణి అయిన అతని భార్య సుల్తానా బేగం ఓ ప్రైవేటు వైద్యశాలలో గత నెల 30న కాన్పు నిమిత్తం చేరింది. అదే రోజు మధ్యాహ్నం సుల్తానా బేగంకు నొప్పులు రాకపోయినప్పటికీ నర్సు, ఆయా ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి.. సాధారణ కాన్పు కోసం వైద్యురాలు అందుబాటులో లేకుండానే బలవంతంగా ప్రయత్నం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో నర్సు జరిగిన విషయాన్ని వైద్యురాలికి వివరించగా.. ఆమె వచ్చి కాన్పు చేసినట్లు చెప్తున్నారు. అప్పటికే శిశువు తల భాగానికి పేగుతో శ్వాస తీసుకునే పరిస్థితి లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించామని, అనంతరం జీజీహెచ్‌కు తీసుకెళ్లగా ఆదివారం రాత్రి శిశువు మృతి చెందినట్లు చెప్పారు. స్థానిక ప్రైవేట్ వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ చనిపోయిందని, సుల్తానా బేగం, బంధువులు ఆరోపిస్తూ వైద్యశాలలో వైద్యుల ముంగిట ఆందోళనకు దిగారు.

అమరావతి జలమయం

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతి సోమవారం వేకువజామునకు సగభాగం జలమయం అయ్యింది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్ట్ నుంచి వస్తున్న వరద నీటికి, మునేరు వరద నీరు కలవడంతో కృష్ణానది ఉధృతి పెరిగింది. ఆదివారం రాత్రి 12 గంటల నుంచి గంటకు రెండు అడుగుల చొప్పున నీటిమట్టం పెరిగింది. గ్రామంలోనిన సంధ్యా థియేటర్ బజారు, పూజారుల బజారు, సాయిబాబాగుడి బజారు, గవర్నమెంట్ హస్పటల్ బజారు, సత్రంబజారు, ముసునబుగారి బజారు, పల్లపువీధి, శివగంగవీధి, ముస్లిం కాలనీ, గోపాల్ నగర్‌లో ఎటు చూసినా 5 అడుగుల మేర నీరు ఇళ్లల్లోకి చేరింది. ప్రజలు డాబాలపైన తల దాచుకున్నారు. మరికొన్ని ప్రాంతాల ప్రజలు పునరవాస కేంద్రాలకు చేరుకున్నారు. అమరేశ్వరాలయం నుంచి క్రోసూరు రోడ్డు వరకు మెయిన్ రోడ్డును మినహాయించి అన్ని బజార్లు వరద నీటితో నిండిపోయాయి. కృష్ణానది కరకట్ట రెండు మూడు చోట్ల బలహీనంగా ఉండటంతో..సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్ ధనుంజయ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వైకుంఠపురం చేరుకున్నారు. గ్రామస్తుల సాయంతో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో గ్రావెల్ తోలించారు. 3 నుంచి 4 అడుగల మందాన గ్రావెల్ పరిచారు. మండల పరిధిలోని పది గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. అత్యధికంగా పత్తి పంట నీటి పాలైంది. 6 నుంచి 8వేల ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అమరావతి, ధరణికోట గ్రామాల్లోని పునరావాస కేంద్రాలకు చేరుకున్న వరద బాధితులకు దాతలు భోజన ఏర్పాట్లు చేశారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు పల్లపు వీధి, పూజారివీధి, గవర్నమెంట్ హస్పటల్ బజారు, ముసుసుబుగారి బజారు, సత్రం బజారులో నీటి మట్టం తగ్గటంతో నడవడానికి వీలవుతోంది. ప్రజలు ఇళ్ల శుభ్రం చేసుకునే పనిలో పడ్డారు. మిగిలిన ప్రాంతాల్లో మూడు అడుగుల మేర నీరు నిలిచి ఉంది. కృష్ణా నది నీటి ప్రవాహం నాలుగు అడుగుల మేర తగ్గుముఖం పట్టింది



పల్లపు వీధిలో వరదనీరు



వైకుంఠపురం కరకట్ట వద్ద కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్ ధనుంజయ



అమరావతి - నరుకుళ్ళపాడు మధ్య రోడ్డు పై ప్రవహిస్తున్న వరదనీరు









ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతి కృష్ణా నది వరద ప్రవాహానికి ముంపునకు గురైంది. ఇళ్లలోకి నీరు చేరి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. – **అమరావతి**

యాజమాన్య పద్ధతులతో పంటల రక్షణ

లాంఫాం శాస్త్రవేత్త ఫణికుమార్



అచ్చంపేటలో బొప్పాయి పంట పరిశీలనలో ఫాశాస్త్రవేత్త ఫణికుమార్, శ్రీనిత్య

అచ్చంపేట: యాజమాన్య పద్ధతులతో మిరప, బొప్పాయి, పసుపు, కంద వంటి ఉద్యాన పంటలకు రక్షణ పొందవచ్చని లాంఫాం శాస్త్రవేత్త డాక్టర్ జె.ఫణికుమార్ తెలిపారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను సోమవారం ఉద్యాన శాఖాధికారి టి. శ్రీనిత్యతో కలసి పరిశీలించారు. అచ్చంపేట, చామర్రు తదితర గ్రామాల్లో పర్యటించారు. నీటిలో మునిగిన పంటల రక్షణ చర్యలను రైతులకు వివరించారు.

అమరావతి: మండలంలో వాగులు, కృష్ణానది పరీవాహక గ్రామాల్లో నీట మునిగిన పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. లాం ఫారం శాస్త్రవేత్తలు రాజమణి, పి.కిశోర్‌వర్మ, సీహెచ్ నాగజ్యోతి, ఏడీఏ హనుమంతరావు, ఏఓ అహ్మద్ అందులో ఉన్నారు. ఉంగుటూరు, నరుకుళ్ళపాడు, ఎండ్రాయి, అమరావతి గ్రామాలలో పంట పోలాలను పరిశీలించారు.

క్రోసూరు: మండలంలో రైతులు సాగు చేసిన పంటలను సోమవారం ఏడీఏ హనుమంతరావు, ఏవో వేణుగోపాల్ సోమవారం సందర్శించారు. పీసపాడు, పారుపల్లి, క్రోసూరు, అనంతవరం గ్రామాల్లో పర్యటించి, రైతులకు పంటల రక్షణ చర్యలను వివరించారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: లాం ఫాంకు చెందిన ప్రత్తి విభాగం ప్రధాన శాస్త్రవేత్త ఎస్.రాజమణి, తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్తలు పి. కిషోర్ వర్మ, యాగ్రానమి శాస్త్రవేత్త సీహెచ్ నాగజ్యోతి గుడిపూడి, పెదమక్కెన గ్రామాల్లో పత్తి పంటలు సోమవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఏడీఏ ఎస్ శ్రీధర్‌రెడ్డి, వీఏఏలు పి.సామంత రెడ్డి, కె.రామకోటి రెడ్డి ఉన్నారు.

అచ్చంపేట: మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సోమవారం చింతపల్లి, కొత్తపల్లి, పుట్లగూడెం, చెరుకుంపాలెం తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టంపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని రైతులకు చెప్పారు.

అచ్చంపేట : వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సోమవారం చింతపల్లి, కొత్తపల్లి, పుట్లగూడెం, చెరుకుంపాలెం తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. సమగ్ర సర్వే నిర్వహించి, నివేదికను ఉన్నతాధికారులకు పంపుతానన్నారు. 1,400 ఎకరాల్లో పత్తి, 110 ఎకరాల్లో వరి పంట నీటమునిగినట్లు చెప్పారు.

పురుగు మందుల దుకాణంలో తనిఖీలు



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

సత్తెనపల్లి: గుంటూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం పట్టణంలోని శివశంకర ఫర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీలు చేపట్టారు. శ్రీకర్ బయోటెక్ కంపెనీకి సంబంధించిన కొన్ని బయో ప్రొడక్ట్స్‌కు జి–3 సర్టిఫికెట్ సమర్పించనందున 55.75 లీటర్ల పరిమాణం కలిగిన రూ. 1,73,285 విలువైన సరుకును తాత్కాలికంగా అమ్మకాలు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ ఎం.రామచంద్రయ్య, వ్యవసాయ అధికారి కె.రమణకుమార్ మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.